కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

మల్కాజిగిరి, సెప్టెంబర్ 20 : ఆడ బిడ్డ పెండ్లిలను ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి అల్వాల్ మండల కార్యాలయంలో మల్కాజిగిరి నియోజక వర్గంలోని అర్హులైన 57 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రూ.57,06,612 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. వెంకటాపురం డివిజన్ బ్యాంక్ కాలనీలోని పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని సమాచారంతో అల్వాల్ మండల తహసీల్దార్ రాములుతో కలసి ఎమ్మెల్యే పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకంలో తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. పేదల ఇండ్లలోని ఆడబిడ్డల పెండ్లి నిర్వహించడానికి తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ' కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ' పథకంలో రూ.1,00,116 ఆర్థిక సహాయం చేశారని.. పథకంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే చెక్కును అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అల్వాల్ తహసీల్దార్ రాములు, ఆర్ఐ రమ్య, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, నాయకులు రమేశ్, అనిల్‌కిశోర్, పరమేశ్, శరన్‌గిరి, యాదగిరి గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, సత్యనారాయణ, జావిద్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబార్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

డ్రైనేజీ సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మచ్చ బొల్లారం డివిజన్‌లోని ఏడు కాలనీలకు డ్రైనేజీ ఔట్‌లెట్ ఏర్పాటు చేయాలని కోరుతూ.. ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డికి ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మధ్య తరగతి వారు నివసించే కాలనీల్లో డ్రైనేజీ ఔట్‌లెట్ లేకున్నా బహుల అంతస్తుల నిర్మాణాలకు మాత్రం పర్మిషన్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, పరశురాంరెడ్డి, హన్మంతరావు, రామయాదవ్, మధుసూదన్ రెడ్డి, రమేశ్, రామయాదవ్ పాల్గొన్నారు.

ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఎండీ అశోక్ రెడ్డికి వివరిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

పోషకాహారం అందజేయాలి

తల్లి, పిల్లలకు పోషకాహారాలు అందజేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ చౌరస్తాలోని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో మహిళ, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు 7వ రాష్ట్రీయ పోషణ మాసం (పోషణ మాహ్) సందర్భంగా తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, యాత్ పోషక పదార్థాలు తీసుకొని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవడానికి నెల రోజులు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.

నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

● అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 20 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీలోని 7వ వార్డులలో రూ.40 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులు, అంతర్గత మురికి కాలువ పనులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగాఎ మ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమిషనర్ రాజేంద్రకుమార్, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు గూడూరు సబితఆంజనేయులు గౌడ్, అనంత్‌రెడ్డి, డీఈఈ రఘు, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, నాయకులు అంజన్న, శ్రీనివాస్, సాయినాథ్ గౌడ్, జలాల్ పాషా, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు

మల్లాపూర్, సెప్టెంబర్ 20 : మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు జి. శ్రీనివాస్‌రెడ్డి, కొత్త రామారావులతో కలిసి శుక్రవారం వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారీ వాహనాలు అనుమతి రద్దు చేయాలి

రామంతాపూర్, సెప్టెంబర్ 20 : రాచకొండ సైబరాబాద్, హైదరాబాద్ స్కూల్స్, కాలేజీ వేళల్లో భారీ వాహనాలు అనుమతి రద్దు చేయాలని కోరుతూ.. శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్‌కు తెలంగాణ ఆటోమోటర్స్, డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, ఉపాధ్యక్షులు శాతం రమేశ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పరుశురాములు యాదవ్, కాప్రాసర్కిల్ అధ్యక్షుడు రామాంజనేయులు ఫిర్యాదు చేశారు. ఇటీవల హబ్సిగూడ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదం వంటివి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. హబ్సిగూడ చౌరస్తా వద్ద ప్రత్యేక ట్రాఫిక్ నిబంధనలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదానికి గురైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆటో మోటార్ రవాణా, కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకం సంబంధిత కుటుంబాలకు తెలిసే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

అడ్వకేట్‌ను బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 20: అడ్వకేట్‌ను బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదైన ఘటన మల్కాజిగిరి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై గణేశ్ కథనం ప్రకారం.. మౌలాలి, హనుమాన్ నగర్‌కు చెందిన దేవేందర్ అడ్వకేట్‌గా ప్రాక్టిస్ చేస్తున్నాడు. తనవద్దకు క్లయింట్ అనుషా వచ్చి ల్యాండ్ ఇప్పిస్తానని సంతోష్ డబ్బులు తీసుకున్నట్లు తెలిపింది. భూ వివాదానికి సంబంధించిన కేసును అడ్వకేట్ దేవేందర్ తీసుకున్నాడు. విషయం తెలుసుకున్న సంతోష్ గురువారం అర్ధరాత్రి అడ్వకేట్ ఇంటికి కొందరితో వచ్చి దూషించడంతో పాటు బెదిరించారు. దీంతో వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎంబీఏ ఈవినింగ్ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 20: ఓయూ పరిధిలోని ఎంబీఏ ఈవినింగ్ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్-ఈవినింగ్) కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫీజును ఈనెల 26లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఏ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ, బీఎస్సీ, బీకామ్ కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్షలను ఈనెల 27 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పోచారం మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం

రూ.31.5 లక్షల పనులకు ఆమోదం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 20 : పోచారం మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం శుక్రవారం చైర్మన్ కొండల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన రూ.31.5 లక్షల నిధులకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే కార్యక్రమాలకు రూ.9.5లక్షలు, బతుకమ్మ సంబురాల నిర్వహణకు రూ.9.50 లక్షలు, వినాయకుల నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా ఏదులాబాద్ చెరువు వద్ద సౌకర్యాల కోసం రూ.10 లక్షలు, కోతులు, కొండముచ్చుల నివారణకు రూ.3 లక్షలను కేటాయించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డ్యానాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కీసర, సెప్టెంబర్ 20 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన కీసర పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. కీసర పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం ఉదయం కీసర నుంచి శామీర్‌పేట్ వైపు వెళ్తున్న ఆటో డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే చికిత్స నిమిత్తం ప్రైవేట్ దవాఖానకు తరలించారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దీపికనర్సింహారెడ్డి, కౌన్సిలర్ సరితమల్లేశ్‌గౌడ్

ఆదర్శ మున్సిపల్ లక్ష్యం

మేడ్చల్, సెప్టెంబర్ 20 : మేడ్చల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పాలకవర్గం, అధికార యంత్రాంగం కృషి చేస్తుందని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి అన్నారు. 2వ వార్డులో శుక్రవారం కౌన్సిలర్ రొయ్యపల్లి సరితమల్లేశ్‌గౌడ్‌లతో కలిసి నీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపడుతున్నట్లు తెలిపారు. ఆదర్శ మున్సిపాలిటీ లక్ష్యంగా కలసికట్టుగా కృషి చేస్తున్నామని వివరించారూ. రూ.11 లక్షలతో నీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ బి.నాగిరెడ్డి, పట్టణ మాజీ ఉపసర్పంచ్ మర్రి నర్సింహారెడ్డి, నాయకులు మల్లేశ్‌గౌడ్, రఫీ, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలి

పీర్జాదిగూడ,సెప్టెంబర్ 20 : తమ కూతురు ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలని మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు మేడిపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట బైటాయించారు. బోయిగూడకు చెందిన చింతల అరుణ (29)కు పెద్దపల్లికి చెందిన రాకేశ్‌తో ఐదునెలల క్రితం వివాహం జరిగింది. వారు బోడుప్పల్ ఆర్ఎన్ఎస్ కాలనీలో అద్దెకుంటున్నారు. బుధవారం రాత్రి భర్త ఇంట్లో లేని సమయంలో అరుణ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. కాగా తన కూతురిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని శుక్రవారం పోస్టమార్టం అనంతరం పోలీస్‌స్టేషన్ ఎదుట కుటుంబసభ్యులు, బంధువులు మృతదేహంతో ధర్నా చేశారు. మృతికి కారణమైన భర్త రాకేశ్, అత్తమామ, ఆడపడుచులను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని కోరారు.

దమ్మాయిగూడలో కుక్కలకు రెబీస్ టీకాలు వేస్తున్న చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

కుక్కలకు రెబీస్ టీకాలు వేయించాలి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 20 : పెంపుడు, వీధి కుక్కలకు రెబీస్ టీకాలు వేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో రెబీస్ ఫ్రీ తెలంగాణ బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, మిషన్ రెబీస్ సామూహిక టీకా శిబిరాన్ని శుక్రవారం చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. కుక్కలకు టీకాలు వేయించి నాగారంను రెబీస్ ఫ్రీ మున్సిపాలిటీగా మార్చడంలో ప్రజలు సహకరించాలని కోరారు. జంతు జనన నియంత్రణ కేంద్రాలను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. 409 కుక్కలకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ నాగమణి, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,కౌన్సిలర్లు రమేశ్ గౌడ్, శ్రీహరి గౌడ్,అధికారులు ప్రభు, వైద్యులు పాల్గొన్నారు.


వీరబ్రహేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి, యజ్ఞం ప్రతినిధులు

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో.. విరాట్ విశ్వకర్మ యజ్ఞం

రామంతాపూర్, సెప్టెంబర్ 20 : రామంతాపూర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం విరాట్ విశ్వకర్మ యజ్ఞం నిర్వహించారు. ఉదయం ఆలయ ఆవరణలో విశ్వకర్మ భగవానుడి జండా ఎగుర వేశారు. అభిషేకం, అర్చన విశ్వకర్మ యజ్ఞం, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి, బీసీ కులాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్‌చారి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మదన్‌మోహన్ చారి, సంఘం అధ్యక్షులు నాగారం శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి కొడపర్తి రామచాంద్రా చారి, కోశాధికారి కోటేశ్వరాచారి, నాగారం బాస్కర్‌చారి, మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసాచారి, తంగెళ్లపల్లి లింగం చారి, రామస్వామి, ప్రభాకరాచారి, రత్నంచారి, శ్రీనివాసాచారి, ఎల్లాచారి, సోమయ్యచారి పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న రైల్వే టర్మినల్

చర్లపల్లి రైల్వే టర్మినల్ పనులను పరిశీలించిన సందర్భంగా రైల్వే అధికారులు, స్థానికులతో కలిసి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్

కాప్రా, సెప్టెంబర్ 20 : చర్లపల్లిలో అత్యాధునికంగా నిర్మితమవుతున్న రైల్వేటర్మినల్‌ను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం రైల్వే అధికారులు, స్థానికులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చర్లపల్లి డివిజన్‌లో 9 ప్లాట్‌ఫారమ్‌లతో రైల్వే టర్మినల్ ఏర్పాటు కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీసీఐ డీకే సేన, సీసీఎస్ ఆర్ సురేశ్ కుమార్, ఎస్ఎస్ఈ రవికుమార్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 20 : ఘట్‌కేసర్, మేడిపల్లి జోనల్‌స్థాయి క్రీడాపోటీలు శుక్రవారం ఘట్‌కేసర్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రారంభమయ్యాయి. రెండురోజుల పాటు సాగే పోటీలను జోనల్ సెక్రెటరీ శ్రీరాములు ఆధ్వర్యంలో ప్రారంభించారు. మేడిపల్లి, ఘట్‌కేసర్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల అండర్ 14, 17 బాలురు, బాలికలు పోటీల్లో పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో 25 పాఠశాలల నుంచి 2500 మంది పాల్గొన్నారు.

దేశం గర్వించదగిన శాస్త్రవేత్త ఏఎస్ రావు


ఏఎస్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు

ఏఎస్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేస్తున్న శాస్త్రవేత్తలు, ఏఎస్‌రావు నగర్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు

కాప్రా, సెప్టెంబర్ 20 : ఈసీఐఎల్ వ్యవస్థాపకులు, దేశం గర్వించదగిన శాస్త్రవేత్త ఏఎస్.రావు 110వ జయంతి కార్యక్రమాన్ని ఏఎస్‌రావు నగర్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఏఎస్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏఎస్ రావు ఈ ప్రాంతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఈ ప్రాంతం ఆయన పేరుతో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. ఏఎస్‌రావు నగర్‌లోని సాయిసుధీర్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై రక్తదానం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రాఘవ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బేతాల బాలరాజు, రహీమ్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏఎస్ రావు సేవలు చిరస్మరణీయం

ఈసీఐఎల్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఏఎస్ రావు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి విశేషమైన కృషి చేసి భారతఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటారని పలువురు వక్తలు పేర్కొన్నారు. పరిశోధనలు, సేవలు చిరస్మరణీయమని ప్రముఖ శాస్త్రవేత్తలు రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి, నాగేశ్వర్‌రావు, ఈసీఐఎల్ ఉద్యోగి పులుసు భాస్కర్‌రావు కొనియాడారు. శుక్రవారం డాక్టర్ ఏఎస్‌రావు నగర్ కాలనీలోని హోమీజే బాబా ఫంక్షన్‌హాల్‌లో ఏఎస్‌రావు నగర్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావు 110వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వరంగల్ ఎన్ఐటీ కెమిస్ట్రీ రిటైర్డ్ ప్రొఫెసర్లు ఎ.రామచంద్రయ్య, ప్రొఫెసర్ కే లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. సభ ప్రారంభానికి ముందు ఏఎస్ రావు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ ఎంప్లాయీస్ కో- ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు బాల గంగాధర్ తిలక్, ఉపాధ్యక్షులు నాగయ్య, కార్యదర్శి సోమయ్యచారి, కోశాధికారి దామోదర్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యజ్ఞానికి ఆహ్వానం

రామంతాపూర్,సెప్టెంబర్ 20 : ఈ నెల 22 న ఉప్పల్ భాగయత్‌లో జరిగే విశ్వకర్మ యజ్ఞానికి రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌కు రాష్ట్ర విశ్వకర్మ యజ్ఞ సలహాదారు లాల్‌కోట వెంకటాచారి, యజ్ఞ కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు భిక్షపతి చారి, భీష్మాచారి ఆహ్వాన పత్రిక అందజేశారు. విశ్వకర్మల ఆధ్వర్యంలో జరిగే ఈ యజ్ఞం వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రామంతాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి గిరిబాబు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలి

ఉప్పల్, సెప్టెంబర్ 20 : ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని శుక్రవారం సీనియర్ నాయకుడు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు కలిశారు. ఉప్పల్‌కు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. పార్టీలో పనిచేస్తున్న వారికి న్యాయం జరిగేలా చూడాలని, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనిరెడ్డి, రామంతాపూర్ డివిజన్ ఇన్‌చార్జి తవిడబోయిన గిరిబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ జితేంద్రనాథ్

పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మల్కాజిగిరి, సెప్టెంబర్ 20 : పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్‌లో రూ.89 లక్షలతో పార్కులో అభివృద్ధి పనులకు డీసీ, కార్పొరేటర్ జితేంద్రనాథ్ శంకుస్థాపన చేశారు. డీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్కులో ఆట వస్తువులు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, బెంచీలు, మల్టీపర్పస్ కోర్టు, బాస్కెట్ బాల్ కోర్టును ఏర్పాటు చేస్తామన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

రామంతాపూర్, సెప్టెంబర్ 20 : టీ పీసీసీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను శుక్రవారం రామంతాపూర్ డివిజన్ ఇన్‌చార్జి తవిడబోయిన గిరిబాబు, నాయకులు పబ్బోజు భిక్షపతిచారి కలిసి పార్టీ విషయాలను వివరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్‌కుమార్‌గౌడ్ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు భీష్మాచారి పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

శామీర్‌పేట, సెప్టెంబర్ 20 : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు కృషి చేస్తున్నారని తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తూంకుంటలో విలీన గ్రామాలైన శామీర్‌పేట, బొమ్మరాశిపేట, బాబాగూడల్లో అభివృద్ధి, గ్రామాల నిర్వహణ, రానున్న బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లుతో పాల్గొని విజయవంతం చేసిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రవణ్‌కుమార్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేయొద్దు

స్థానికులకు అవగాహన కల్పిస్తున్న డీసీ రాజు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 20 : రోడ్లపై చెత్తను వేయవద్దని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. శుక్రవారం ఓల్డ్ మల్కాజిగిరి బొడ్రాయి వద్ద డీసీ స్థానికులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. రోడ్లపై చెత్త వేయడం వల్ల వ్యాధులు వ్యాపిస్తాయని, ఉదయాన్నే కాలనీలకు వచ్చే స్వచ్ఛ ఆటోల్లో చెత్త వేయాలన్నారు. ఏఎంహెచ్ఓ మంజుల, సూపర్‌వైజర్ శ్రీనివాస్, గిరి, ఉపేందర్, నర్సింగ్ పాల్గొన్నారు.

సోషల్ మీడియా పోస్టుకు స్పందన

ఉప్పల్, సెప్టెంబర్ 20 : చిలుకా నగర్ డివిజన్‌లోని ఉప్పల్ మున్సిపల్ మైదానంలో ఓపెన్ జిమ్ పరికరాలు శిథిలావస్థకు చేరాయనే సోషల్ మీడియా పోస్టుకు కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ స్పందించారు. శుక్రవారం ఓపెన్ జిమ్‌ను సందర్శించి పరికరాలను పరిశీలించారు. జిమ్ పరికరాలు సరిపోవడంలేదని, స